# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## ప్రాంతీయ వార్తలు

తేదీ: 02-08-2025 సమయం : సాయంకాలం 6 గం. 10 ని. లు

## ముఖ్యాంశాలు

- ప్రకృతి సేద్యం పట్ల రైతులు మక్కువ పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరారు.
- విశ్వవిద్యాలయాలు పరిశోధనలు ఆవిష్కరణలకు కేంద్రాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.
- పట్టణాలకు దీటుగా గ్రామాలు రూపొందితేనే పట్టణాలపై వత్తిడి తగ్గుతుందని కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.
- రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతా సుఖీభవ కార్యక్రమం ఈరోజు ప్రారంభమైంది.
- లండన్ ఓవల్ స్టేడియం వేదికగా భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఐదవ టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లో భారత్ భోజన విరామ సమయానికి 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది.

====================================

ప్రకృతి సేద్యం పట్ల రైతులు మక్కువ పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం తూర్పువీరాయపాలెం గ్రామంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాన్ని ముఖ్యమంత్రి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. పంటలకు ఎరువులు ఎక్కువ వేయడం వల్ల ప్రజలు క్యాన్సర్ వంటి రోగాల బారిన పడుతున్నారని ఆయన అన్నారు. వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ ను తీసుకువచ్చామని చెప్పారు. అలాగే వ్యవసాయంలో సాంకేతికతను కూడా అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. డ్రోన్ల వినియోగంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి పేర్కొంటూ...

(వాయిస్ 37 సెకన్లు)

ఇదిలా ఉండగా, అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 46 లక్షల 85 వేల 838 మంది రైతులు లబ్ధి పొందనున్నారు. దీని కోసం ప్రభుత్వం 2 వేల 342 కోట్ల రూపాయల నిధులను కేటాయించింది.

=====================================

విశ్వవిద్యాలయాలు పరిశోధనలు ఆవిష్కరణలకు కేంద్రాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలోని వడ్లమూడిలో గల విజ్ఞాన్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా గవర్నర్ ఈ రోజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ సమగ్ర అభివృద్ధికి విశ్వవిద్యాలయాలు బాటలు వేస్తాయని అన్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణానికి యువత కీలకమని ఆయన గుర్తు చేస్తూ..

(వాయిస్ 22 సెకన్లు)

=====================================

రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. విశాఖ జిల్లా  గాజువాకలో ఈ రోజు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జిల్లాలో అన్నదాత సుఖీభవ.. కింద మొత్తం 18 వేల 753 మంది రైతులు లబ్ధిపొందారని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులైన ప్రతి రైతుకూ ఈ పథకం ద్వారా మొదటి, రెండు విడతల్లో 5 వేల రూపాయల వంతున, మూడవ విడతలో 4 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దేందుకు అన్నదాత సుఖీభవ.. పి.ఎం.కిసాన్ పథకాలు ఎంతగానో తోడ్పాటు అందిస్తాయని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ.. పి.ఎం.కిసాన్ 2025 మొదటి విడత పెట్టుబడిగా 7 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని రైతులకు మంత్రి అందించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం రొంపిచర్లలో ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ మొదటి విడత ఆర్థిక సాయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లబ్దిదారులకు అందజేశారు.
పీటీసీ విశాఖ, పార్వతీపురం, శ్రీకాకుళం, చిత్తూరు

విరామం

=====================================

గ్రామాలు కూడా పట్టణాలకు దీటుగా తయారైతేనే పట్టణాలపై ఒత్తిడి తగ్గుతుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖా సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు జిల్లా లాంఫారంలో ఈ రోజు జరిగిన `పి.ఎం. కిసాన్ సమ్మాన్ నిధి` 20వ విడత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలోని గ్రామాల రైతుల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతుల జీవన ప్రమాణాల్లో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అందచేస్తోందని పెమ్మసాని చంద్రశేఖర్ వివరిస్తూ....

(వాయిస్ 34 సెకన్లు)

=====================================

అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాలు రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వాలకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ రోజు ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ... పెట్టుబడి సాయం రైతులకు ఆర్థిక భద్రతను అందిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా పీఎం

కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి 6 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందుతోందని వెల్లడించారు.

====================================

నూతన సాంకేతికతని వ్యవసాయానికి జోడించడం ద్వారా రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవచ్చని రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండల రెవెన్యూ కార్యాలయంలో ఈ రోజు జరిగిన అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సభాపతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనకాపల్లి జిల్లాలో 2.31 లక్షల మంది రైతులకు 161.70 కోట్ల రూపాయలు ఈ పథకం ద్వారా మంజూరయ్యాయని తెలిపారు.

====================================

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఈ రోజు విఐపీ విరామ సమయంలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు కార్యనిర్వహణ అధికారి వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు పాల్గొన్నారు.

====================================

రాష్ట్రంలో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం పేర్కొంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు నెలకొన్న వాతావరణ సూచనలను వాతావరణ కేంద్రం అధికారి ఎం. వెంకట్రావు వివరిస్తూ....

(వాయిస్ 25 సెకన్లు)

====================================

అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా లండన్ ఓవల్ స్టేడియం వేదికగా భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఐదవ టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లో భారత్ ఆటగాళ్లు రాణిస్తున్నారు. 75 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ భోజన విరామ సమయానికి 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. దీంతో భారత్ 166 పరుగుల ఆదిక్యంలో ఉంది.

====================================

పార్వతీపురం మన్యం జిల్లా అన్ని రంగాల్లో ముందుండేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ కోరారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో `సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమరోహ` (సాస్) కార్యక్రమాన్ని ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు.

====================================
====================================